LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

# జమీన్ రైతు

D.R. UTTHAMA DAYS INN

మీ వేసవి సెలవులకు ఉత్తమ నెలవు డి.ఆర్. ఉత్తమ

నెల్లూరుకు గర్వకారణంగా విరాజిల్లుతున్న డి.ఆర్. ఉత్తమ అందిస్తోంది అద్భుతమైన, ఆకర్షణీయమైన ప్యాకేజి ఇదిది!

- మూడు రాత్రులు + నాలుగు రోజులకు కలిపి - రూ.2,500 + టాక్స్
- ఐదు రాత్రులు + ఆరు రోజులకు కలిపి - రూ.3,750 + టాక్స్

ఇద్దరికి బఫెట్ లంచ్, బ్రేక్‌ఫాస్ట్ ఉచితం! మరెన్నో ఎన్నెన్నో రాయితీలు!!

Ph : 317777 - 10 Lines; Cell : 98481 70080; 98490 04565

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు | సంపుటి : 72 | సంచిక : 22 | 1.6.2001 | శుక్రవారం | 12 పేజీలు | విడిప్రతి : రూ.2.00లు | జీవనప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

## రోతపట్టిన కాంగ్రెస్

తెలంగాణా ఫోరం ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల కీచులాట మొత్తం పార్టీనే రోత పట్టించింది. డిప్యూటీ స్పీకర్ చంద్రశేఖరరావు ప్రత్యేక తెలంగాణాకు శంఖం పూరించగానే కాంగ్రెస్ ఎమ్మెల్యేలందరూ ఉలిక్కి పడ్డారు. ఆలస్యమైతే తమ ఉనికి పోతుందని భయపడి తెలంగాణా కాంగ్రెస్ ఫోరం ఏర్పాటు చేశారు; ఆ తర్వాత అధిష్టాన వర్గంపై వత్తిడి తేవడానికి తెలంగాణా కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఫోరం మరొకటి ప్రారంభించారు. వీటి పుట్టుకలోనే వివాదాలు తలెత్తాయి. నాయకత్వ పోటీలు ఎదురైనాయి. అయితే వాటిని ఇంటి గుట్టుగా కాపాడుకొని వుంటే పెద్దగా చింతించ నవసరం లేదు. కాని మొన్న సోమవారం ఉదయం సిఎల్‌పి కార్యాలయంలో, విలేఖరుల సమక్షంలో, టివి ఛానళ్ల కెమరాలకు ఎదురు నిలబడి మరీ రచ్చ పెట్టుకున్నారు. టివి వార్తలలో ఆ దృశ్యం లైవ్ షో వలె ప్రసారమైంది.

ఒక ఉద్యమ స్వరూపంపై కేవలం 10 మంది మధ్య ఏకాభిప్రాయం సాధించలేని దుస్థితికి దిగజారిపోవడం కంటె దురదృష్టం వేరొకటి వుండదు. వీరి వివాదానికి కారణం ఉద్యమం కానే కాదు; తమ తమ జిల్లాలలో తమ మధ్య రోజూ నడిచే ముఠా కలహాలకు ఈ ఉద్యమ నిర్వహణకు లంకె పెట్టడం వల్లనే ఈ రభస; ఇంత రోత.

నాయకత్వపరంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎంతగా బలహీనపడి పోయిందీ దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. పిసిసి అధ్యక్షుడు తెలంగాణా వాసి. వయస్సులో చాలా పెద్ద. కానీ ఆయనలో నాయకత్వ లక్షణాలు కాగడా పెట్టి వెతికినా కన్పించవు. పార్టీకి పెద్దరికం వహించడం దేముడెరుగు - కనీసం తన పెద్దరికం నిలుపుకోలేని

తరువాయి 7వ పేజీలో

## ఎందుకీ కపట ప్రేమ?

ప్రత్యేక తెలంగాణా ఉద్యమం ప్రారంభం కాగానే ఇటు ప్రభుత్వ పార్టీకి అటు ప్రతిపక్షానికి వెనుకబడిన ప్రాంతాలపై ఎక్కడలేని ప్రేమ పుట్టుకవస్తున్నది. ఏ నాయకుడికి మైకు దొరికినా వెనుకబడిన ప్రాంతాల వెనుకబాటుతనం గురించి తప్ప ఇంకొక విషయం మాట్లాడడం లేదు. ఎన్నేళ్ల క్రితమో జనం మర్చిపోయిన ప్రాజెక్టులు, పథకాలు నేతల నోళ్లవెంట రామనామస్మరణ వలె విన్పడుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ విషయంలో మరీ స్పీడుగా వెళ్తున్నాడు. రాష్ట్రం వెనుకబాటు తనానికి కాంగ్రెస్ పార్టీయే కారణం అని ఇల్లెక్కి అరుస్తున్నారాయన. నలభై ఏళ్ల కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రం వెనుకబడి పోయిందన్నది ఆయన

**రాజధాని రాజకీయం**

నినాదం. అత్యంత మోసపూరిత ప్రచారం ఇది. సుదీర్ఘకాలం కాంగ్రెస్ పరిపాలన చేసింది నిజమే; కాని - ఆ కాలంలో ఇటు ఆంధ్రలో, అటు తెలంగాణాలో ఎంతో అభివృద్ధి జరిగింది వాస్తవం. ఒక్క నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ చాలు - కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రానికి చేసిన మేలేమిటో చెప్పడానికి. నల్గొండ, ఖమ్మం జిల్లాలలో అత్యధిక భాగం డెల్టా వలె రూపాంతరం చెందడానికి ఆ ప్రాజెక్ట్ కారణం. జలగం వెంకళరావు ముఖ్యమంత్రిగా వున్న కాలంలో హైదరాబాదు నగరం, తెలంగాణా జిల్లాలలో పారిశ్రామిక విస్తరణ ఎంత వేగంగా జరిగిందీ కళ్లకు కట్టుడుతూనే వుంది.

1982 నుంచి దాదాపు 19 సంవత్సరాలుగా ఆంధ్ర రాష్ట్రం ఇంచు

తరువాయి 7వ పేజీలో

## ఏకత్రాటిపై దేశం

ఇటువంటి ఉద్యమాల విషయంలో, క్లిష్ట పరిస్థితులలో రాజకీయ పార్టీలు ఎట్లా వ్యవహరించాలో ప్రపంచానికి ఒక ఉదాహరణగా వ్యవహరిస్తున్నది తెలుగుదేశం పార్టీ. విశాఖలో జరిగిన మహానాడులో రాష్ట్ర విభజన వివాదంపై పార్టీ నేతలందరినీ ఏకత్రాటి మీద నడిపించడంలో సఫలీకృతమైనాడు చంద్రబాబు నాయుడు. తెలంగాణా, రాయలసీమ, ఉత్తరాంధ్ర, దక్షిణాంధ్ర నేతలందరి చేత ఒకేమాట, ఒకే నినాదం అన్న రీతిలో మాట్లాడించారు. ఒక్కరంటే ఒక్కరు కూడా పార్టీ విధాన నిర్ణయాన్ని వ్యతిరేకించ లేదు; తప్పు అని చెప్పలేదు.

మహానాడులోనే కాదు - ఆ తర్వాత, అంతకు ముందు కూడా తెలుగుదేశం పార్టీ ప్రత్యేక తెలంగాణా అంశంపై ఏకత్రాటి మీద నడుస్తున్నది. రాష్ట్ర సమస్యలకు రాష్ట్ర విభజన పరిష్కారం కాదు అనేది అందరి అభిప్రాయం. గ్రామస్థాయి నాయకుడు నుంచి, పొలిట్ బ్యూరో సభ్యుడి వరకు ప్రతి ఒక్కరూ పబ్లిక్‌లో, పత్రికల వారి దగ్గర ఆ మాటకు కట్టుబడివుంటున్నారు; ఐక్యంగా వ్యవహరిస్తున్నారు. రాజకీయ పార్టీలు ఇంత మాత్రం క్రమశిక్షణతో వ్యవహరించడం అభినందనీయం. చంద్రబాబును మెచ్చుకోవలసిన విషయం ఇది. ఈ క్రమశిక్షణ కమ్యూనిస్టులలోనూ కన్పిస్తున్నది. కాని బిజెపి మాత్రం తెలంగాణా విషయంలో కాంగ్రెస్ వలెనే కుక్కచింపిన విస్తరిగా మారుతున్నది. *

VR

CHILDREN'S ACADEMY

V.R. HIGH SCHOOL CAMPUS, NELLORE - 524 001.

An Institution with an Intuition ..

.. to bring up the children to live in a better world.



Affordable Fee Structure

Outstanding Educational Structure

ADMISSIONS START FROM 26-4-2001

LKG TO 10TH CLASS

Anam Vivekananda Reddy
Secretary & Correspondent

Y. Srinivasa Rao
Director



MOTOROLA

సెల్ ఫోన్, బిల్లు + గ్యారంటీతో లభించు ఏకైక షోరూం

నెల్లూరు, ప్రకాశం మరియు చిత్తూరు జిల్లాలకు ఆథరైజ్డ్ డీలర్ :

బాలాజి వాచ్ & ఎలక్ట్రానిక్స్

కాపువీధి ఎదురు, ట్రంకురోడ్, నెల్లూరు. ☎ 324423

# జి.ప. ఛైర్మన్ కొలువు కోరేవారికి గొంతులో పచ్చివెలక్కాయ!

నెల్లూరు జడ్పీటిసి స్థానాల రిజర్వేషన్‌లు జిప ఛైర్మన్ కొలువు కోరుకునే వారికి గొంతులో పచ్చి వెలక్కాయ పలె అడ్డం పడ్డాయి. అందరికంటే అభాగ్యుడు వేనాటిమునిరెడ్డి. సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గంలోని ఐదు స్థానాలూ రిజర్వు అయిపోయాయి. సూళ్లూరుపేట, తడ, నాయుడుపేట - ఎస్‌సి; దొరవారిసత్రం, పెళ్లకూరు - బిసి! మునిరెడ్డికి ఎమ్మెల్యేగా గెలవాలని మహాతపన; కాని సూళ్లూరుపేట రిజర్వుడు స్థానం కావడంతో ఈ జన్మకు ఆ కోరిక తీరే దారిలేదు. కనీసం జిప కుర్చీలోనైనా సుఖాసీనుడు కాగలనను కున్నాడు; అయితే ఆ దారి మూసుకపోయింది. మునిరెడ్డి తన పరిధి తనకు తెలిసినవాడు. సూళ్లూరుపేట మినహా మరొకచోట వేలు పెట్టే అలవాటు లేదు. అందువల్ల ఈ దఫాకు ఆయన ఆశలన్నీ ఆడియాశే. రిజర్వేషన్ల నిర్ణయం పూర్తిగా జిల్లా కలెక్టర్ స్థాయిలో జరగుతుంది. అందులో రాజకీయవాదుల ప్రమేయం వుండడానికి లేదు. అయినా మాకెందుకో చిన్న సందేహం - మునిరెడ్డి ఛాన్సు దక్కకుండా రిజర్వేషన్ల నిర్ణయంలో పలుకుబడి పనిచేసిందా అని! వట్టి అనుమానమేనండోయ్; ఆ పుణ్యం కట్టుకున్నదెవరో మీరే వూహించుకోండి. మా నోటితో చెప్పం!

తెలుగుదేశంలో అందరికంటే అధికంగా జిపపై మోజు కల్గినవాడు - కొమ్మి లక్ష్మయ్యనాయుడు. ఆయన పనీ రిజర్వేషన్లతో సరి! ఒక్క అనంతసాగరం మాత్రం మిగిలింది జనరల్ స్థానంగా! ఎఎస్‌పేట, చేజర్ల, ఆత్మకూరు, కలువాయి తదితరాలన్నీ రిజర్వు అయిపోయాయి. అనంతసాగరం కొమ్మికి కలిసి వచ్చే స్థానం కాదు. అక్కడ కాంగ్రెస్ బలం ఎక్కువ. తెలుగుదేశం కూడా ఆనం సంజీవరెడ్డితో వుంటుంది. అక్కడ పోటీ అంటే కోరి కొరివితో తలగోక్కోవడమే! జిప ఆశకు తిలోదకాలివ్వడం తప్ప గత్యంతరం లేదాయనకు!

**ఎల్లసిరి, వై.టి., రవిచంద్రకు లైన్ క్లియర్; మునిరెడ్డి, కొమ్మి, కొండపనాయుడికి రిజర్వేషన్ అడ్డంకులు!**

పాపం లక్ష్మయ్యనాయుడు ఎమ్మెల్యేగా ఎంత వెలుగు వెలిగాడో తల్చుకొంటే జాలి కల్గుతుంది. అధికారాంతమందు చూడవలె ఆయన సౌభాగ్యముల్ అన్నట్లుంది పరిస్థితి. జిప టిక్కెట్ తెచ్చుకొని పునఃప్రాభావం పొందాలనుకున్నాడు - పాపిష్టి రిజర్వేషన్లు - పాడుచేశాయి.

లావొక్కింతయు లేదు, ధైర్యంబు విలోలంబయ్యె అనే భాగవత పద్యం చదువుకొంటూ కాలక్షేపం చేయవలసిన గొట్టిపాటి కొండపనాయుడుగారికి సైతం జిప కన్యతో శోభనం జరిపించుకోవాలని మహా ముచ్చట వుండింది. చంద్రబాబు పిల్చి, పిల్లనిస్తాడనే ముసలితనం ముడతలు కన్పడకుండా పౌడరు, పేస్టు వ్రాసుకొని తలవాకిట గుమ్మంవైపు చూస్తుండినాడట. పిలుపు బదలు - రిజర్వేషన్ పిల్లి శకునం ఎదురైంది. ఆయన స్వంత కొండాపురమే కాదు - అటు ఇటు వున్న కావలి, కలిగిరి, జలదంకి సైతం జారిపోయాయి. కొంచెం దూరం వలస పోవాలనుకొంటే వింజమూరు క్లోజ్. పాపం, కొండపనాయుడు గారు.

ఛైర్మన్ టిక్కెట్‌ఇస్తారో లేదో కాని,

కొరవ 6వ పేజీలో

## నణుగుడు

* మేగోరె జలవిక్రయం

* కలెక్టర్ క్యాంపుల మర్మమేమిటి?

రాష్ట్రమంతా జలపరిరక్షణ యజ్ఞం ముమ్మరంగా జరుగుతుంటే నెల్లూరు టౌన్‌లో మాత్రం మేగోరె గారు జలవిక్రయం నిర్విఘ్నంగా జరిపిస్తున్నారు. నీళ్లు అమ్ముతున్నారు. పైన కన్పించే బొమ్మ అదే. ఒక్కొక్క ట్యాంకరు వంద రూపాయలు; రోజుకి పాతికపైగా ట్రిప్పులు! గల్లా పెట్టె నిండి పోతున్నది.



మేగోరె అంటే ఈ తరం వారికి తెలియక పోవచ్చు. ఒకప్పుడు పడక కుర్చీలో కూర్చుని మసాలా వడలు తింటూ మొత్తం జిల్లా రాజకీయానికి మడత పేచీలు పెట్టినవాడు. ఎన్‌సి తర్వాత, అంతే పవర్‌ఫుల్ జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఒక వెలుగు వెలిగినవాడు.

దర్గామిట్టలో ఆయన ఇంటి ఎదాళం ఒక బావి వుంది. అది వుండేది రోడ్డుపైన; మునిసిపాలిటీ సొత్తు. ఎప్పుడో ఏ పుణ్యాత్ముడో ప్రజల కోసం త్రవ్వించి పెట్టాడు. దాన్ని తన స్వంతం చేసుకున్నాడు మేగోరె. మోటారు బిగించి ప్రజలకు సంబంధించిన బావిని ఇట్లా ఆక్రమించి నీళ్లు అమ్ముకోవడమేమిటి? మేగోరె - పాతరోజులెటుపోయినా, ఇప్పుడు కుబేర సమానుడు. కోట్లలో ఆస్తిపాస్తులున్నవాడు. ఆయనకు ఈ వయస్సులో ఎందుకీ లేకిబుద్ధులు? జలవిక్రయం ఆపి, ఆ బావిని మునిసిపాలిటీ పరం చేస్తే గౌరవం! ఆ వీధిలోని జనానికి సౌలభ్యం!

డోలేంద్ర

***

కొరవ 6వ పేజీలో


ESTD : 1981

PHONE : 98490 50482
98490 49942

# సింహపురి పబ్లిక్‌స్కూలు (రెసిడెన్షియల్)

(న్యూఢిల్లీ వారి CISCE వారిచే గుర్తింపు పొందిన సంస్థ - సెంట్రల్ సిలబస్)
10వ కి.మీ. పొదలకూరు రోడ్డు :: నెల్లూరు

| X CLASS (ICSE) RESULTS | |
|---|---|
| CANDIDATES APPEARED | 39 |
| PASS | 39 |
| RESULTS | 100% |

| XII CLASS (ISC) RESULTS | |
|---|---|
| CANDIDATES APPEARED | 18 |
| PASS | 18 |
| RESULTS | 100% |

నెల్లూరు టౌనుకు 10 కి.మీ. దూరంలో కొత్తూరు సమీపమున, ఆహ్లాదకరమైన ప్రకృతి ఒడిలో, సహజ సిద్ధమైన కొండల మధ్య 50 ఎకరముల విస్తీర్ణములో నిర్మింపబడి, గత 22 సంవత్సరములుగా 100% ఫలితాలు సాధించుచున్న సంస్థ.

అడ్మిషన్లు జరుగుచున్నవి | స్కూలు ప్రారంభం 10-06-2001

A.V. Ravindra Kumar, MA., M.Phil., Principal

M.S. RAJU, M.A., (Litt.)

# జిల్లాలో 5వేల మంది టీచర్ నిరుద్యోగులు

నిరుద్యోగులు ఊహించని విధంగా టీచర్ల నియామక (డిఎస్‌సి - 2001) నోటిఫికేషన్ ఒకటి, రెండు రోజుల్లో వెలువడనుంది. ఈ యేడాది టీచర్ల

## 822 ఖాళీలకే నోటిఫికేషన్

రిక్రూట్‌మెంట్ వుంటుందని ఏ ఒక్క నిరుద్యోగి ఊహించలేదు. పాఠశాల విద్యా మంత్రి కడియం శ్రీహరి మే 27తేది మళ్లీ టీచర్ల పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించగానే నిరుద్యోగులు ఆశ్చర్యపోయారు. గత ఏడాది జూలై 3తేది డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదలైతే ఈ యేడాది ఒక నెల ముందుగా జూన్ నెలలోనే ఈ నోటిఫికేషన్ విడుదల కానుంది. గత ఏడాది మిగిలిపోయిన పోస్టులు, రిటైర్ అయిన పోస్టులు, కొత్త పోస్టులు ఈ డిఎస్‌సిలో ప్రకటిస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. ఇప్పటి వరకు జరిపిన డిఎస్‌సిలలో ఇప్పుడు జరిగేదే పెద్దదన్నారు. అయిన గత ఏడాది కన్నా

తొరవ 11వ పేజీలో



నెహ్రూ వర్ధంతిని పురస్కరించుకొని ఇందిరాభవన్‌లో ఆయన ఫోటోకు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటిస్తున్న డిసిసి అధ్యక్షుడు సివి శేషారెడ్డి, దేవకుమార్ రెడ్డి, శశిధర్, యేసునాయుడు, ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, తదితరులు.

# మున్సిపాలిటీలో అరవచిత్రం

మునిసిపాలిటీల్లో పలు విచిత్రాలు చోటు చేసుకొంటుంటాయి. మునిసిపాలిటీకి కావాల్సిన విద్యుత్ పరికరాలు, పబ్లిక్ హెల్త్ శాఖలో ఉపయోగించే వస్తువులు కొనకపోయినా కొన్నట్లు బిల్లులు పుట్టుకొస్తుంటాయి. కాంట్రాక్టర్లు చేయని పనులకు చేసినట్లు బిల్లులు తీసుకొంటుంటారు. దీనికి తోడు ఎక్కడెక్కడి పనికి మాలిన స్టేషనరీ కూడా మునిసిపాలిటీలో దర్శన

## నెల్లూరుసంగతులు

మిస్తుంది. మునిసిపల్ అధికారులు ఏ స్టేషనరీ షాపు నుంచి తమకు కావాల్సిన స్టేషనరీ కొంటున్నారో తెలియదు కాని వాళ్లు తమిళనాడు ప్రభుత్వం అనే ముద్రతో వున్న స్టెన్సిల్ పేపర్‌పై మునిసిపల్ అధికారిక ఉత్తర్వులు టైప్ చేస్తున్నారు. నెల్లూరు మునిసిపాలిటీ ఈ వ్యవహారంపై దర్యాప్తు చేయించుక పోయినా తమ కాగితాలు ఇక్కడ దర్శనమిస్తున్నందుకు తమిళనాడు ప్రభుత్వం విచారణ చేయిస్తే బాగుంటుంది.

## నాలుగు లైన్ల రోడ్డు - మూడేళ్లకు పూర్తి!

తడ నుండి కావలి మండలం రుద్రకోట వరకు వరకున్న 185 కిలోమీటర్లు జిల్లాలో విస్తరించిన జాతీయ రహదారిని 900 కోట్లు ఖర్చుపెట్టి నాలుగు లైన్ల రోడ్డుగా మార్చనున్నట్లు జిల్లా కలెక్టర్ కె.ప్రవీణ్‌కుమార్ చెప్పారు. ఈ పనిని 2003 సంవత్సరం డిశంబర్ నాటికి పూర్తి చేస్తామన్నారు. కలెక్టర్ ఛాంబర్‌లో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం గూర్చి జాతీయ రహదారి, విద్యుత్, ఫారెస్ట్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో జరిపిన సమావేశంలో కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ రోడ్డు నిర్మాణంలో భాగంగా నెల్లూరు, రాజుపాళెం, కావలి వద్ద బైపాస్‌రోడ్డు నిర్మిస్తారన్నారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల ప్రయాణ సదుపాయాలతో పాటు ప్రమాదాలు నివారించడానికి వీలు కలుగు తుందన్నారు. రోడ్డు నిర్మాణానికి అడ్డంకిగా వున్న పాఠశాలు, పరిశ్రమలు, గ్రామాలు, కూడలి ప్రాంతాలను దూరంగా తరలిస్తారని, దీని నిర్మాణానికి

తొరవ 11వ పేజీలో

# బొంబాయి మార్కెట్‌కు నెల్లూరు "అందాలు"

నెల్లూరులో కొన్ని ముఠాలు గుట్టు చప్పుడు కాకుండా యువతులను ముంబాయిలోని వేశ్యా గృహాలకు తరలిస్తున్నాయి. గత నాలుగేళ్లుగా ఈ ముఠాలు చాపక్రింద నీరులా తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నా పోలీసుల దృష్టికి రాకపోవడం విచిత్రమనిపిస్తుంది. ఈనీచాతి నీచ కార్యక్రమానికి కొందరు మహిళలే నాయకురాళ్లుగా వ్యవహరిస్తున్నారు. కొన్ని మహిళా సంఘాల ముసుగులో మోసాలు చేస్తున్నారు. 1993 ప్రాంతంలో కర్నాటక నుంచి వచ్చి నెల్లూరు బాలాజీ నగర్‌లో స్థిరపడిన ఓ మహిళ ఈ వ్యాపారానికి కేంద్ర బిందువైంది. వ్య భిచార గృహ నిర్వహణతో తన కార్యకలాపాలను మొదలెట్టిన ఈ మహిళ అంచెలంచెలుగా ఎదిగింది. సౌదీలో వుద్యోగాల ఎర చూపి కొంత మంది ఏజంట్లను నియమించుకొని యువతులకు మాయమాటలు చెప్పి ముంబాయికు తరలిస్తుంది. దీనికిగాను కొంత మంది కమీషన్ చెల్లిస్తున్నట్లు తెలిసింది. జిల్లాలో 20 మంది బ్రోకర్లు ఈ మహిళ వ్యాపారానికి సహకరిస్తున్నారట. యువతులకు అనుమానం రాకుండా ముందు బెంగుళూరుకు తరలించి అక్కడ నుంచి ముంబాయికి తీసుకెళ్తున్నారు. ఇక్కడ ఒక్కొక్క యువతిని 60వేల నుంచి 80వేల వరకు విక్రయిస్తున్నారు. గూడూరులో ఈ వ్యాపారం చేసిన బ్రోకర్ ఒకరు బాగా గడించి చెన్నై విజిపి రోడ్డులో ఒక పెద్ద హోటల్‌ను కొనుగోలు చేసి దీన్నితన కార్యక్రమాలకు దాన్ని కేంద్రంగా వుపయోగించుకొంటున్నాడు. ఈ బ్రోకరు సెల్‌ఫోన్లు, మారుతి వ్యాన్లు

## ఉద్యోగాల పేరుతో ఎర వ్యభిచార గృహాల్లో చెర

యువతుల ఇళ్ల వద్దకు తెచ్చి రకరకాల మాటలతో మోసగిస్తున్నట్లు తెలిసింది. 40 మందికి పైగా యువతులను వీరు ముంబాయిలోని వ్యభిచార గృహాలకు తరలించారు. ఈ మధ్య ఇక్కడ నుంచి తప్పించుకొనివచ్చిన ఇద్దరు యువతుల ద్వారా ఈ విషయాలు తెలిశాయి. కాని తమ పేర్లు బయటపడితే బ్రోకర్లు ఏదైనా చేస్తారన్న భయం వీరిలో వుంది. ఎస్పీ శ్రీనివాసులురెడ్డి ఈ వ్యవహారమై దృష్టి కేంద్రీకరించి విచారణ చేయిస్తే బాగుంటుంది.

## పెన్నా బ్రిడ్జి ఫుట్‌పాత్ ధ్వంసం

నెల్లూరు టౌన్‌లో కొత్తగా వేస్తున్న ఆప్టికల్ ఫైబర్ కేబుల్ లైను వల్ల పలు రోడ్లతోపాటు, పెన్నాబ్రిడ్జిపైన ఫుట్‌పాత్ పూర్తిగా ధ్వంసమయ్యింది. శరవేగంతో జరుగుతున్న ఈ కేబుల్ లైను పనుల వల్ల గతవారం పదిరోజ... తరచూ ట్రాఫిక్ స్థంభించి పోతుంది. పట్టపగలు ముఖ్య కూడళ్లలోని రోడ్లను త్రవ్వుతుండడం వల్ల గంటల తరబడి ట్రాఫిక్ నిలచిపోయి ఎండలో బస్సులు, లారీలు, కార్లు, ద్విచక్ర వాహనదారులు అల్లాడి పోతున్నారు. 29తేది ఉదయం 8 గంటల ప్రాంతంలో ఆత్మకూరు బస్టాండ్ ప్రాంతంలో రోడ్డును త్రవ్వేయడంతో రెండు గంటల పాటు ట్రాఫిక్ స్థంభించి పోయింది. విఆర్‌సి సెంటర్‌లో త్రవ్విన గుంటలు రెండు రోజులు పూడ్చక పోవడంతో గ్రౌండ్‌లో సువార్త కూటాలకు హాజరైన క్రిస్టియన్లు తిప్పలు పడ్డారు. కేబుల్ లైన్లను ప్రత్యేక గొట్టాలతో అమర్చి పెన్నా బ్రిడ్జిపై వేయడంలో భాగంగా తూర్పువైపున వుండే ఫుట్‌పాత్‌నంతా ధ్వంసం చేశారు. దీంతో దీనిపై నడిచి

తొరవ 11వ పేజీలో


సంఘమిత్ర విద్యాలయము

Estd : 1979 (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపబడిన సంస్థ) ☎ : 324525, 336525

ఇంగ్లీషు మరియు తెలుగుమీడియం హైస్కూలు, భక్తవత్సలనగర్, నెల్లూరు - 4.

L. K. G. TO Xth CLASS ADMISSIONS ARE IN PROGRESS

శ్రీమతి గిరిజా మెమోరియల్

సంఘమిత్ర జూనియర్ కాలేజి

Estd : 1994 (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపబడిన సంస్థ) Govt. R.C. No.172/E3-2/1994 కరెంట్ ఆఫీస్ సెంటర్, నెల్లూరు - 4.

జూనియర్ ఇంటర్ అడ్మిషన్లు జరుగుచున్నవి.

M.P.C., Bi.P.C., (E.M. & T.M.) తో పాటు

EAMCET+BHU+AIIMS+JIPMER+BITS(Pilani)+IIT+IIIT

మరే అన్ని జాతీయ స్థాయి ఎంట్రన్స్‌కైనా, ప్రణాళికాబద్ధమైన ఇంటెన్సివ్ శిక్షణ యివ్వబడును.

CEC., MEC., (E.M. & T.M.) తో పాటు C.A., I.C.W.A., C.S. ORIENTATION తో శిక్షణ

డే స్కాలర్స్‌కు Van సౌకర్యము కలదు.

Day & Residential

బాలబాలికలకు, వేరువేరుగా హాస్టలు వసతి కలదు.

G. LEELAVATHI, M.A. M.Ed.,B.L. Director

KODURU RAVINDRA REDDY, M.A., (litt) B.L., M.Ed., Correspondent

Kalyani Ads

# 'స్థానిక' రిజర్వేషన్‌ల జాబితా

జిల్లాలోని 46 జడ్పీటిసిలు, ఎమ్పీటిసిల స్థానాలకు జరగబోయే ఎన్నికలను పురస్కరించుకొని రిజర్వేషన్ వివరాలను కలెక్టర్ కె.ప్రవీణ్‌కుమార్ ప్రకటించారు. జడ్పీ నియోజకవర్గాల్లో ఐదింటిని ఎస్టీలకు కేటాయించి రెండింటిని స్త్రీలకు రిజర్వు చేశారు. బిసిలకు 13స్థానాలు కేటాయించి నాలుగు స్త్రీల కోసం వుంచారు. 17 జనరల్ స్థానాలుగా ప్రకటించి ఆరింటిని స్త్రీలకు కేటాయించారు. ఎస్టీలకు కేటాయించి జడ్పీటిసి స్థానాలు చిల్లకూరు, ఓజిలి, సైదాపురం, విడవలూరు, చిట్టమూరు, ఎస్సీలకు, కోట, గూడూరు, సూళ్లూరుపేట, వెంకటాచలం, తడ, కొడవలూరు, నాయుడుపేట, దగదర్తి, అల్లూరు, తోటపల్లి గూడూరు, జలదంకిలను కేటాయించారు. బిసిలకు ఇందుకూరుపేట, నెల్లూరు, పొదలకూరు, ఉదయగిరి, కోవూరు, డక్కిలి, వింజమూరు, కొండాపురం, దొరవారిసత్రం, ముత్తుకూరు, ఎఎస్‌పేట, బుచ్చిరెడ్డిపాళెం, పెళ్లకూరు రిజర్వు చేశారు. మిగిలిన సీతారాంపురం, సంగం, వెంకటగిరి, వరికుంటపాడు, బోగోలు, మనుబోలు, అనంతసాగరం, వాకాడు, దుత్తలూరు, మర్రిపాడు, రాపూరు, కావలి, కలువాయి, కలిగిరి, బాలాయపల్లి, చేజర్ల, ఆత్మకూరు జనరల్ స్థానాలుగా ప్రకటించారు.

46 మండల పరిషత్ అధ్యక్ష స్థానాలను ఎస్‌టికి మూడు కేటాయించారు. ఇవి అల్లూరు, గూడూరు, కోవూరు. ఎస్సీలకు 11 స్థానాలు కేటాయించారు. ఇవి చిట్టమూరు, డక్కిలి, పెళ్లకూరు, ఓజిలి, బాలాయపల్లి, చిల్లకూరు, రాపూరు, దొరవారిసత్రం, మనుబోలు, వాకాడు, సైదాపురం. వెనుకబడిన తరగతులకు తడ, విడవలూరు, కావలి, తోటపల్లిగూడూరు, వెంకటాచలం, వెంకటగిరి, దగదర్తి, కోట, జలదంకి, సీతారాంపురం, సంగం, వరికుంటపాడు, బోగోలు. జనరల్ స్థానాలు ఇందుకూరుపేట, ముత్తుకూరు, ఎ.ఎస్.పేట, బుచ్చిరెడ్డిపాళెం, నెల్లూరు, పొదలకూరు, ఉదయగిరి, కలువాయి, కలిగిరి, సూళ్లూరుపేట, చేజర్ల, నాయుడుపేట, ఆత్మకూరు, వింజమూరు, కొండాపురం, అనంతసాగరం, కొడవలూరు, దుత్తలూరు, మర్రిపాడు. ఈ స్థానాలన్నింటికి ఎన్నికల అధికారులుగా జిల్లాలోని వివిధ శాఖాధికారులను కలెక్టర్ నియమించారు.

## జిల్లావార్తలు

### జర్నలిస్టే హంతకుడు!

సభ్య సమాజంలో జరిగే మంచి విషయాలతో పాటు అవినీతి, అక్రమాలను బయట పెట్టాల్సిన ఒక జర్నలిస్టు దారి తప్పి హంతకునిగా మారాడు. హాస్టల్ మెట్రిన్‌తో అక్రమ సంబంధం ఏర్పర్చుకొని హాస్టల్‌లోనే నానా నీతి మాలిన పనులను చేసి తనకు అడ్డుగా నిలచిన బాలికను అంతమొందించే స్థాయికి చేరుకొన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి అండతో మూడేళ్లుగా మూలనపడివున్న ఈ కేసును చనిపోయిన బాలిక తల్లి చేసిన ఫిర్యాదు మేరకు మళ్లీ తెరిపించి, పునర్విచారణ జరపగా ఈ వ్యవహారం బయటపడింది. రాపూరులో ఆంధ్రప్రభ విలేఖరిగా పనిచేసే షేక్ మన్సూర్ గౌస్‌మొహియుద్దీన్, రాపూరు ఎస్టీ బాలికల హాస్టల్‌లో ట్యూటర్‌గా పనిచేసేవాడు. మెట్రిన్ నారాయణమ్మతో అక్రమ సంబంధం ఏర్పర్చుకొన్నాడు. హాస్టల్ మెట్రిన్ చేసే అవినీతిపనులకు గౌస్‌మొహియుద్దీన్ అండగా నిలిచేవాడు. ఈ హాస్టల్‌లో ఎనిమిదవ తరగతి చదివే వికలాంగ గిరిజన బాలిక రాపూరు కోటేశ్వరి విద్యార్థినుల నాయకురాలిగా వుంటూ ఈ వ్యవహారాలను ప్రశ్నించేది. ఉన్నతాధికార్లకు ఫిర్యాదు చేసేది. 1998

తరువాయి 8వ పేజీలో

# ఐ.డి.పార్టీ ఎస్సై ఓవర్ యాక్షన్

ఎస్పీ ఐడి పార్టీ ఎస్ఐ వెంకటేశ్వర్లు అతిగా వ్యవహరిస్తూ ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నారు. నిజాయితీగా, నిఖార్సుగా, నిర్భీతిగా పనిచేసే ఎస్పీ శ్రీనివాసరెడ్డి పేరు అనవసరంగా వాడుకుంటూ ఈయన చేస్తున్న 'ఓవర్ యాక్షన్' శృతిమించి పోయింది. విచారణ పేరుతో పరువుగల కుటుంబాల వద్దకు వెళ్లి వీరంగం చేస్తున్నారు. ఇంటి యజమానులు లేని సమయంలో ఈ మధ్య రెండిళ్ల వద్దకు వెళ్లిన ఈయన చేసిన వీరంగాన్ని అవమానంగా భరించి ఓ ఉద్యోగిని ఇల్లు వదలి పారిపోగా, మరో మహిళ ఆత్మహత్యా ప్రయత్నం చేసింది. విచారణ పేరుతో మహిళలను అర్ధరాత్రి పోలీస్ గెస్టుహౌస్‌కు పిలిపించి ఈయన ప్రశ్నిస్తున్న తీరు కూడా అసభ్యకరంగా వుంటుందన్న విమర్శలు వినవస్తున్నాయి. ప్రతి కేసు విచారణకు ఎస్పీ శ్రీనివాసరెడ్డి పేరును దుర్వినియోగం చేస్తున్నారు. ఎస్పీకున్న మంచి పేరును ఈయన బాగా క్యాష్ చేసుకొంటున్నారు. ఎస్పీ పిలుస్తున్నారని ఇళ్ల వద్ద జీపు తెచ్చి నిలబెడుతూ నానా

### జనం బెంబేలు

హంగామా చేస్తున్నాడు. ఈ మధ్య బాలాజీ లాకర్స్, నెల్విన్ బాకీల వసూళ్ల కార్యక్రమంగా పెట్టుకొన్న ఈ ఎస్ఐ నాలుగు రోజుల క్రితం బాలాజీనగర్‌లో ఒక వ్యక్తి ఇంటికి వెళ్లాడు. ఈ ఇంటి యజమాని బాలాజీ లాకర్స్‌లో కొంత ఆస్తి తాకట్టుపెట్టి లక్ష రూపాయలు తీసుకొనివున్నారు. ప్రస్తుతం వేరే రాష్ట్రానికివ్యాపార నిమిత్తం వెళ్లివున్నాడు. ఈ ఇంటి వద్దకు వెళ్లిన వెంకటేశ్వర్లు కుర్చీ తెప్పించుకొని వీధిలో వేయించుకొని తుపాకి తీసి టీపాయ్ మీద పెట్టి, కాలు మీద కాలేసుకొని సిగరెట్ వెలిగించి ప్రభుత్వ ఉద్యోగి అయిన అతని భార్యను వీధిలో ఇంటరాగేట్ చేసి పోలీస్ జీప్ ఎక్కమని బెదరించాడట. భయపడిపోయిన ఈ ఉద్యోగిని ఊరు వదలి పారిపోయింది. మూలపేటలో మూడేళ్ల క్రితం కుటుంబ యజమాని ఏటో వెళ్లిపోయాడని పోలీసులు సైతం ధృవీకరించి సర్టిఫికేట్ ఇచ్చిన ఇంటి ముందుకు వెళ్లి నానా రభస చేశాడు. భర్తలేడని ఆ మహిళ

తరువాయి 8వ పేజీలో


కృతజ్ఞతాభివందనములు

28.5.2001 తేదిన ప్రతిష్టాత్మకంగా జరిగిన

నెల్లూరు డిస్ట్రిక్ట్

రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికలలో



నాపై వున్న విశ్వాసంతో

ఆదరించి అభిమానించి నన్ను అధ్యక్షునిగా

గెలిపించిన నెల్లూరు డిస్ట్రిక్ట్ రైస్‌మిల్లర్స్

అసోసియేషన్ సభ్యులకు మరియు

నా విజయానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి

నా హృదయపూర్వక కృతజ్ఞతలు

తెలుపుకుంటూ,

రైస్‌మిల్లర్స్ ప్రయోజనాలకు ఎల్లవేళలా

ప్రతిఒక్కరి సహకారంతో కృషిచేస్తానని

తెలియజేస్తున్నాను.

మీ

కంచర్ల రవీంద్రనాయుడు

అధ్యక్షులు - నెల్లూరు డిస్ట్రిక్ట్ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్

లక్ష్మీపురం, నెల్లూరు. ఫోన్ : 328585

ప్రమాణస్వీకారోత్సవానికి విచ్చేసిన అసోసియేషన్ సభ్యులకు,

మిత్రులకు, శ్రేయోభిలాషులకు నా నమస్సుమాంజలులు

## ఓవర్ యాక్షన్

5వ పేజీ తొరవ

ప్రాథేయపడ్డా కాళ్లు చేతులు కట్టి జీపులో వేసుకవెళ్లానని గంతులేసినట్లు తెలిసింది. ప్రతిరోజు ఈ ఎస్ఐ పట్టణంలో ఏదో ఒకచోట ఇటువంటి సీన్ సృష్టిస్తూనే వున్నారు. ఈ ఎస్ఐ పనిలో పనిగా పోలీస్ పంచాయతీ పోలీస్ గెస్ట్ హౌస్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

ఈ ఎస్ఐ సామాన్యుడు కాదు. నెల్లూరు భక్తవత్సల నగర్‌లో ప్రభుత్వ భూమిని దురాక్రమించిన ఘనుడు. నెల్లూరు ఫిఫ్త్‌టౌన్ ఎస్ఐగా పనిచేసి నప్పుడు స్టేషన్‌నే వ్యభిచార నిలయం చేశాడు. కప్పరాళ్లతిప్ప స్టేషన్‌లో పని చేసినప్పుడు దొంగలతో కుమ్మక్కయ్యారన్న ఆరోపణలున్నాయి. అల్లూరు స్టేషన్‌లో రెండుసార్లు పనిచేస్తే దారిన పోయే వాళ్లను జుళ్లతో కొట్టి రాక్షసానందాన్ని అనుభవించేవాడు. గూడూరు రూరల్ స్టేషన్‌లో పనిచేస్తూ పలు ఆరోపణలు ఎదుర్కొన్నాడు. వెంకటగిరిలో పనిచేస్తున్నప్పుడు సస్పెండ్ అయిన చరిత్ర వుంది. వి.ఆర్.లో వుండి ఎస్పీ శ్రీనివాసరెడ్డి రాగానే తనను రాజకీయ నాయకులు బదలీ చేశారనేగానే ఆయన ఐడి పార్టీ ఎస్ఐను చేశారు. గతంలో ఐడి పార్టీ ఎస్ఐ జయరామయ్య టౌన్‌లో బ్రాందీ షాపులను 10.30కి మూయించే వారు. వెంకటేశ్వర్లు బాధ్యతలు తీసుకొన్నాక బ్రాందీ షాపుల్లో ఎల్లవేళలా మద్యం దొరుకుతుంది. ఎస్ఐ పని తీరును ఎస్పీ సంస్కరించకపోతే ఆయనకే చెడ్డ పేరు వచ్చే అవకాశాలు ఎక్కువ.



నారాయణ కళాశాలలో ఇంటర్‌మీడియట్ ఉచిత ప్రవేశాన్ని పొందిన పోలీసు కుటుంబాలకు చెందిన విద్యార్థులు, విద్యార్థులతో జిల్లా ఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఎఎస్పీ రవికుమార్ మూర్తి, నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ నారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ విజయశేఖర్ రెడ్డి, పోలీసు ఆఫీసర్ల సంఘం అధ్యక్షుడు మోహనరావు తదితరులు.

## మద్యం వద్దంటే మట్టుపెడతామంటున్నారు

వరికుంటపాడు మండలం తోటల చెరువుపల్లెలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం దౌర్జన్యంగా అమ్ముతున్నారు. ఇదేమని ప్రజలు ప్రశ్నిస్తే దాడులకు దిగుతున్నారు. ఈ విషయమై ఆ గ్రామ మహిళా మండలి జిల్లా పోలీసు ఉన్నతాధికార్లకు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పోలీసుల అండదండలతోనే ప్రకాశం జిల్లా పామూలుకు చెందిన బ్రాందీ షాపుల వారు స్థానికంగా సుబ్బమ్మ అనే వికలాంగురాలిని మభ్యపెట్టి ఆమె ద్వారా అమ్మకాలు సాగిస్తుండగా తాము అడ్డుకొన్నామని దానికి ప్రతిఫలంగా కొందరికి మద్యం త్రాగించి మహిళలపై గ్రామ పోస్ట్‌మెన్ ఇతరులు దాడి చేయించారు. ఈ విషయమై వరికుంటపాడు పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెళ్తే ఫిర్యాదు తీసుకొనేందుకు నిరాకరించారట. తదుపరి జనవిజ్ఞాన వేదిక ద్వారా సిఐను కలసి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. పెద్దిరెడ్డిపల్లె బ్రాందీషాపు పరిధిలోకి ఈ గ్రామ బెల్ట్‌షాపు వస్తుండగా గ్రామస్తులు దాని నిర్వహణకు వ్యతిరేకించడంలో వారి అమ్మకాలు ఆపు చేశారు. గ్రామంలోని కొంచెం మద్యం ప్రియుల అమాయకత్వం ఆసరా చేసుకొని దౌర్జన్యంగా అమ్మకాలు సాగించడం, దాన్ని మహిళలు ప్రతిఘటించడం, ప్రతిగా దాడులు జరగడం దానిపై పోలీసు కేసులు పెట్టడం లాంటి సంఘటనలు జరిగాయి. తిరిగి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా, పోలీసులు గట్టి చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. జిల్లా ఎస్పీ కలెక్టర్, ప్రత్యేక శ్రద్ధ చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ మహిళలు కోరుతున్నారు.

## నరుకూరు బిజెపి నాయకుల తీరేవేరు!

బిజెపి నాయకులు సేవాభావం, త్యాగం, శీలం లక్ష్యాలుగా పనిచేస్తుంటారు. కానీ తోటపల్లిగూడూరు మండలం నరుకూరు నాయకులు దీనికి విరుద్ధంగా నడుస్తున్నారు. ఇక్కడి నాయకులు తమకంటూ ప్రత్యేక ప్రణాళిక, అజెండా తయారు చేసుకొని అడ్డదారుల్లో పైరవీలు సాగిస్తూ, చివరకు కార్యకర్తలను కూడా రాచిరంపాన పెడుతున్నారు. ఈ విషయాలన్నీ తెలిసి జిల్లా పార్టీ ఏ విధంగా గమ్మునుందో తెలియడం లేదు. *


అన్ని స్కూల్స్, కాన్వెంట్స్ యూనిఫారంలు
మిల్లు ధరలకే లభించును




ఫోన్ : 325420
విమల్ జంక్షన్
కాపువీధి, నెల్లూరు.

అన్ని రకాల మందులు లభించును
వివేకా మెడికల్స్
పొగతోట, నెల్లూరు
ఫోన్ : 327691

GOMATHY CAREER COUNSELLING CENTRE
OFFERS COACHING FOR
IIT - JEE, NDA, HOTEL MANAGEMENT & SIMILAR ALL INDIA EXAMINATIONS

- A thorough analysis and testing of students interest and capability through screening tests.
- A few counselling sessions to direct and support a student to identify his future goal.
- Coaching classes with model exams to prepare the students to achieve the set goal.

*For More Details Contact :* **GOMATHY SCHOOL,** Gomathy Nagar, Nellore. Ph: 319748, 319749

**Counselling Sessions Start from 1st June, 2001.**

***A Strong Foundation for your child's Education***

GOMATHY SCHOOL
Gomathy Nagar, Mini Byepass Road, Nellore
16/1681, Kindergarten Branch at Ramamurthy Nagar, Nellore-524 003
☎ 319748, 319749. E-mail: GomathySchool@vsnl.net
Nursery to X Class I to V Class CBSE Syllabus VI to X Class with State Syllabus (Recognised by Govt. of A.P.)



- Residential Facility.
- Spacious Classrooms equipped with modern teaching aids.
- A Sports track, Tennis court, Football and Cricket grounds and Skating rink.
- An Open Auditorium
- An Amphitheatre
- Every Classroom with a science corner
- Traditionally styled Dance, Music, Drawing and Painting centres.
- A Teacher training workshop centre
- Conceptual teaching through specially prepared Software
- Special Coaching for IIT Entrance Exam from VIII, IX and X Classes.


Published by N. Balendra Prasad at Zaminryot Press, Ph: 0861-327354, Offset Printing at Zaminryot Press, Nellore.